PRGI REGN NO: APTEL/26/A3695

# నేటి మినిట్ టు మినిట్

తెలుగు దిన పత్రిక

NETI MINUTE TO MINUTE

TELUGU DAILY

సంపుటి: 01 సంచిక :100 ఎడిషన్ : అనంతపురము మరియు సత్యసాయి జిల్లా, తేది : శుక్రవారం - 25 సెప్టెంబర్ 2026, పేజీలు -4 వెల 1/-

VOLUME:01 ISSUE:100 EDITION: ANANTHAPURAMU, SATHYA SAI DIST. DATE: FRIDAY 25 SEPTEMBER 2026 PAGES: 04 RS:01/




## ప్రవాహాలతో రిజర్వాయర్లు, చెరువులు నింపాలి

**● వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భజలాలను పెంచాలి..**

**అవసరమైన చోట మొబైల్ లిఫ్ట్‌లతో నీటిని తరలించాలని సీఎం చంద్రబాబు ఆదేశం**

**అమరావతి,సెప్టెంబర్ 24(నేటి మినిట్ టు మినిట్):** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో వస్తున్న వరద ప్రవాహాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్లు, చెరువులు, ఇతర నీటి వనరులను వీలైనంత మేర నింపాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో మోటార్లు, మొబైల్ లిఫ్ట్‌లను వినియోగించి నీటిని తరలించాలని స్పష్టం చేశారు.రియల్‌టైమ్ గవర్నెన్స్ కేంద్రంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో రాష్ట్రంలో వర్షాల పరిస్థితి, నదులువాగుల్లో ప్రవాహాలు, రిజర్వాయర్లకు చేరుతున్న నీరు, భూగర్భజలాల పరిస్థితిపై సీఎం సమీక్షించారు. గడిచిన మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భూగర్భజలాలు కొంతమేర పెరిగాయని అధికారులు వివరించారు.కృష్ణా, గోదావరి డెల్టాల్లోని రిజర్వాయర్లతో పాటు పరిధిలోని ఇతర నీటి వనరులను కూడా నింపాలని సీఎం సూచించారు. గోదావరి నుంచి వస్తున్న ప్రవాహాలతో ఏలేరు రిజర్వాయర్‌ను 24 టీఎంసీల మేర నింపాలని, పోలవరం ఎడమ కాలువ ద్వారా మిగతా2లో...

## వెల్‌కమ్...కామ్రేడ్

**● జిన్‌పింగ్‌కు రెడ్‌కార్పెట్ స్వాగతం ● స్వయంగా ఆహ్వానించిన ట్రంప్**



**వాషింగ్టన్ 24(నేటి మినిట్ టు మినిట్):** వాణిజ్యం, సాంకేతికత, తైవాన్, ఇరాన్ వంటి అంశాలపై రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికాలో చైనా అధినేత జిన్‌పింగ్ పర్యటన ప్రారంభమైంది. అగ్ర రాజ్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు పరీక్ష పెట్టే మూడు రోజుల పర్యటన కోసం వాషింగ్టన్ చేరుకున్న జిన్‌పింగ్‌కు మిగతా2లో...

## లోతట్టు ప్రాంతాలపై నిఘా

**- వర్షాలు తగ్గే వరకు అప్రమత్తంగా ఉండాలి: పవన్ కల్యాణ్**



**కాకినాడ,సెప్టెంబర్ 24(నేటి మినిట్ టు మినిట్):** భారీ వర్షాల నేపథ్యంలో కాకినాడ జిల్లాలో పరిస్థితిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జిల్లా కలెక్టర్‌తో సమీక్ష నిర్వహించారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని మిగతా2లో...




## జ్ఞానేష్ కుమార్ దేశద్రోహి రాజీనామా చేయాలి

**- ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ**

**హైదరాబాద్:సెప్టెంబర్ 24(నేటి మినిట్ టు మినిట్):** దేశ వ్యాప్తంగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న సర్ ప్రక్రియపై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అయితే సర్ సర్వే పై కేంద్ర ఎన్నికల కమిషనర్ల మధ్య భిన్నాభిప్రాయాలు తలెత్తాయని జాతీయ మీడియాల్లో కథనాలు వచ్చాయి. దీంతో ప్రధాన ఎన్నికల మిగతా2లో...

## 48 గంటల్లోగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి

**- కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే**




## పేదరిక నిర్మూలనకు డబ్బు మాత్రమే సరిపోదు

**పరిశ్రమలు ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతోనే మార్పు: నారా లోకేశ్**



**అమరావతి,సెప్టెంబర్ 24(నేటి మినిట్ టు మినిట్):** పేదరిక నిర్మూలనకు కేవలం డబ్బు ఇవ్వడం మాత్రమే సరిపోదని, పరిశ్రమలు--ప్రభుత్వం--ప్రజల భాగస్వామ్యంతో స్థిరమైన మార్పు తీసుకురావచ్చని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ4 పథకం విజయవంతంగా అమలవుతోందని తెలిపారు.కుప్పంలో పీ4 పథకం ద్వారా సాధించిన విజయాన్ని మంత్రి వివరించారు. గతంలో ఇటుకల మిగతా2లో...

## రాజకీయంగా ఎదుర్కోలేకే వైసీపీ నిరసనలు

**ఆధారాలతో అసెంబ్లీకి వచ్చి చర్చించాలి: మంత్రి నాదెండ్ల మనోహర్**



**అమరావతి,సెప్టెంబర్ 24(నేటి మినిట్ టు మినిట్):** రాజకీయంగా కూటమి ప్రభుత్వాన్ని ఎదుర్కోలేకే వైసీపీ అరాచక శక్తులతో నిరసనలు నిర్వహిస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ప్రజల్లో భయాందోళనలు సృష్టించేలా వ్యవహరించడం సరికాదన్నారు. రాజకీయ అంశాలను రాజకీయంగానే ఎదుర్కోవాలని, ఆరోపణలకు ఆధారాలతో అసెంబ్లీకి వచ్చి చర్చించాలని సూచించారు. మిగతా2లో...

## అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు

**మద్యం రవాణా కేసులో విచారణకు హాజరుకావాలని ఆదేశం**



**అమరావతి,సెప్టెంబర్ 24(నేటి మినిట్ టు మినిట్):** ఏపీ మద్యం రవాణా కుంభకోణం కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని మిగతా2లో...



## నాపై కాంగ్రెస్ నేతల తప్పుడు ప్రచారం

**● దానంపై సుప్రీం తీర్పు.. రేవంత్‌కు చెంపపెట్టు : హరీశ్‌రావు ● పరువు నష్టం కేసులో ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరు**

**హైదరాబాద్,సెప్టెంబర్ 24(నేటి మినిట్ టు మినిట్):** పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. వాళ్లు బురదలో ఉండి.. ఆ బురదను తమకు అంటించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. అబద్ధాలు ప్రచారం చేస్తే భవిష్యత్తులో ఎవరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. తాను క్షుద్రపూజలు చేయిస్తున్నానని ఆరోపించిన కాంగ్రెస్ నేతలపై పరువునష్టం దావా వేసిన హరీశ్‌రావు.. ఈ కేసు విచారణకు గురువారం నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు మిగతా2లో...

# ప్రవాహాలతో రిజర్వాయర్లు, చెరువులు నింపాలి

(మొదటి పేజీ తరువాయి)

అనకాపల్లి వరకు నీటి వనరుల్లోకి నీటిని తరలించాలని ఆదేశించారు.**గోదావరి, కృష్ణా, నాగావళి, వంశధార బేసిన్లపై ప్రత్యేక నిఘా** గోదావరి బేసిన్‌లోని శబరి, ఇంద్రావతి, ఏలేరు, తాండవ, ఎర్రకాల్వ, పంపా, మేఘాద్రిగడ్డ తదితర ప్రాంతాల్లో వరద ప్రవాహాలపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఏలేరుకు 21,20026,500 క్యూసెక్కులు, తాండవకు 6,0007,500 క్యూసెక్కులు, మేఘాద్రిగడ్డకు 2,4003,000 క్యూసెక్కులు, పంపాకు 3,1003,875 క్యూసెక్కుల వరకు ఇన్‌ఫ్లో వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు.నాగావళివంశధార బేసిన్లలోనూ ప్రవాహాలు పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గొట్టా బ్యారేజీ వద్ద సెప్టెంబరు 25 ఉదయానికి వార్నింగ్ లెవల్1 చేరుకునే అవకాశం ఉందని అంచనా వేశారు. భద్రాచలం, ధవళేశ్వరం, శబరి నది పరివాహక ప్రాంతాల్లోనూ రాబోయే రోజుల్లో నీటిమట్టాలు పెరిగే అవకాశం ఉందని సీఎంకు వివరించారు.**ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెంచాలి** ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితులను మార్చలేకపోయినా వాటి ప్రభావాన్ని తగ్గించేందుకు భూసారాన్ని పెంచడం, సాయిల్ టెస్టింగ్ ఆధారంగా ప్రత్యామ్నాయ పంటలను సూచించడం, బయోచార్, ప్రకృతి వ్యవసాయం వంటి విధానాలను ప్రోత్సహించాలని సీఎం సూచించారు. వీటిని రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని ఆదేశించారు.వ్యవసాయం, సాగునీటి లభ్యత, రిజర్వాయర్ల పరిస్థితి తదితర వివరాలను ఒకే డేటా వ్యవస్థలో అనుసంధానించి విశ్లేషించాలని సూచించారు. మైక్రోసాఫ్ట్ సహకారంతో రూపొందించిన ఏఐ స్టాక్ ద్వారా కలిగే ప్రయోజనాలపై డెమో ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.**గ్రామస్థాయిలో క్రీడలకు ప్రాధాన్యం** పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, విద్యుత్ సరఫరా నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం, ఉత్పత్తికి అవసరమైన నీటి లభ్యతపై సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.శాప్ ఆధ్వర్యంలో ఏడాది క్రీడా క్యాలెండర్‌ను రూపొందించాలని, పట్టణాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయిలోనూ క్రీడా పోటీలు నిర్వహించాలని సూచించారు. 175 నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరును మెరుగుపరిచేందుకు నోడల్ అధికారుల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.డేటా ఆధారిత పాలనలో భాగంగా ప్రభుత్వ శాఖల్లో ఏఐ లివింగ్ ల్యాబ్స్, యాప్‌లు, సమాచార విశ్లేషణ వినియోగాన్ని మరింత విస్తరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# 48 గంటల్లోగా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలి

**హైదరాబాద్:సెప్టెంబర్ 24(నేటి మినిట్ టు మినిట్):** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామాను చేయాలని 'కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే డిమాండ్ చేశారు. జ్ఞానేష్ కుమార్ భారతదేశ ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమించారని డిప్కే ఆరోపించారు. ఆయన ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి, ఎవరు ఓటు వేయాలి , ఎవరు వేయకూడదు అనే విషయాన్ని ప్రభుత్వమే నిర్ణయిస్తోందని ఆయన పేర్కొన్నారు. మొత్తంగా 13 కోట్లకు పైగా ఓట్లు తొలగించబడ్డాయి. ఇది చిన్న సంఖ్య కాదు, ఈ తొలగింపు మొత్తం ఓట్లలో సుమారు 13-14 శాతానికి సమానమని తెలిపారు.ఈ నేపథ్యంలో తాజా పత్రికా సమావేశంలో అభిజీత్ దీప్కే సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై మండిపడ్డారు. ఈ ఉదంతాలు ప్రధాన ఎన్నికల కమిషనర్ దేశంలోనే అతిపెద్ద దేశద్రోహి అని నిరూపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య సూత్రాలకు వ్యతిరేకంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాబోయే 48 గంటల్లోగా ఆయన రాజీనామా చేయకపోతే దేశవ్యాప్త నిరసనలకు తెరతీస్తామని అల్టిమేటమ్ జారీ చేశారు.

# నాపై కాంగ్రెస్ నేతల తప్పుడు ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 30న తన స్టేట్‌మెంట్‌ను నమోదు చేస్తామని కోర్టు చెప్పిందన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సీఎం రేవంత్‌రెడ్డికి చెంపపెట్టు లాంటిదన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను కాపాడాలని స్పీకర్ ప్రయత్నించారని, కానీ.. న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పు ఆ ఎమ్మెల్యేలకు గుణపాఠంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాతైనా వారికి కనువిప్పు కలగాలన్నారు. రాజ్యాంగ సంరక్షకుడిగా వ్యవహరిస్తానన్న కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఇప్పుడేమి చేస్తున్నారని ప్రశ్నించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలతో ఆయన రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని, సీఎం రేవంత్‌రెడ్డి చెప్పిన ఆరు గ్యారంటీల అమలు ఏమైందని హరీశ్‌రావు ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్నా ఇప్పటివరకు డిప్యూటీ స్పీకర్ నియామకం జరగలేదని, సభాహక్కుల ఉల్లంఘన నోటీసులు ఇచ్చినా స్పీకర్ పట్టించుకోవడం లేదని తెలిపారు. కాంగ్రెస్ నేతలు మాటలతో కాలం గడుపుతున్నారని, రాష్ట్రం తిరోగమ నం దిశలో పయనిస్తోందని విమర్శించారు. ఎల్‌నినో పేరు చెప్పి చేతులు దులుపుకొంటున్నారని, ప్రతిపక్షం గా ప్రభుత్వాన్ని నిలదీస్తే సహించలేక పోతున్నారని అన్నారు.

# ఖైరతాబాద్‌పై పార్టీల గురి

**ఫిబ్రవరి లేదా మార్చిలో ఉప ఎన్నికలు**

**సుప్రీం తీర్పుతో మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేల్లో గుబులు**

**గెలుపుపై ఎవరి వ్యూహాలు వారివే..అభ్యర్థులపై కసరత్తు**

**ప్రారంభం ఈ ఉప ఎన్నికతో కాంగ్రెస్ హ్యాట్రిక్ కొట్టేనా...?**

**సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు బీఆర్ఎస్ ప్రణాళికలు**




**హైదరాబాద్,సెప్టెంబర్ 24(నేటి మినిట్ టు మినిట్):** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వేటు విషయంలో వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఆయన ఎమ్మెల్యే పదవికి అనర్హుడంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి మరో పార్టీలో చేరి ఆ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేయడాన్ని తప్పు పట్టింది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యం కానుంది. ఈ తీర్పుతో మిగిలిన ఎనిమిది మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), పోచారం శ్రీనివాస్‌రెడ్డి (బాన్సువాడ), తెల్లం వెంకట్రావు (భద్రాచలం), ఎం సంజయ్ కుమార్ (జగిత్యాల), కాలె యాదయ్య (చేవెళ్ల), టి ప్రకాశ్‌గౌడ్ (రాజేంద్రనగర్), అరెకపూడి గాంధీ (శేరిలింగంపల్లి), బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి (గద్వాల) గుబులు పడుతున్నారు. ముఖ్యంగా కడియం శ్రీహరి బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి కోసం కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నారు. ఆయన కూతురు కడియం కావ్య వరంగల్ ఎంపీగా కాంగ్రెస్ నుంచి గెలిచారు. కడియం శ్రీహరిపైనా అనర్హత వేటు పడుతుందన్న ప్రచారం జరుగుతున్నది.ఫిరాయింపు ఎమ్మెల్యేల పిటిషన్లు కూడా హైకోర్టు విచారణలో ఉన్నాయి. తమ భవిష్యత్తు ఏమవుతుందోనన్న ఆందోళనలో వారున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో గోవా, ఉత్తరాఖండ్, పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మార్చిలో మణిపూర్, ఉత్తరప్రదేశ్ ఎన్నికలుంటాయి. అయితే ఫిబ్రవరి లేదా మార్చిలో ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతోపాటు ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానానికి కూడా ఉప ఎన్నికలు జరిగే అవకాశమున్నది. కాగా ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ఉండనుంది. ముఖ్యంగా 22-ఏ నిషేధిత భూములు, హైడ్రా, కరెంటు కోతలు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యోగుల సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్ వంటి అంశాలు ఉప ఎన్నికను ప్రభావితం చేయనున్నాయి. అయితే ఖైరతాబాద్ ఉప ఎన్నికల తర్వాత జీహెచ్ఎంసీ ఎన్నికలు జరుగుతాయా? ముందే నిర్వహిస్తారా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. **గెలిస్తేనే బీఆర్ఎస్‌కు భవిష్యత్తు**కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పరాజయం పాలైంది. దీంతో ఆ పార్టీ శ్రేణుల్లో నైరాశ్యం నెలకొంది. ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో గెలిస్తేనే ఆ పార్టీకి భవిష్యత్తు ఉంటుందన్న చర్చ జరుగుతున్నది. ఎలాగైనా సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు ప్రణాళిక రచిస్తున్నది. అందుకోసం బలమైన అభ్యర్థిని రంగంలోకి దింపాలని చూస్తున్నది. ఖైరతాబాద్ నుంచి పోటీ చేయాలని మన్నె గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, పీజేఆర్ తనయుడు పి విష్ణువర్ధన్‌రెడ్డి భావిస్తున్నారు. సనత్ నగర్ ఎమ్మెల్యే, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కూడా తన కుమారుడు తలసాని సాయికిరణ్‌యాదవ్‌ను బరిలోకి దింపాలని భావిస్తున్నారు. దీంతో బీఆర్ఎస్ ఎవరిని పోటీ చేయిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఇక బీజేపీ నుంచి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పోటీ చేసే అవకాశమున్నది. కాంగ్రెస్‌కు మిత్రపక్షాలు టీజేఎస్, సీపీఐ మద్దతు ఇచ్చే అవకాశమున్నది. ఈనెల 27న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశంలో ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలిసింది. ఖైరతాబాద్‌లో అభ్యర్థిని నిలబెడతారా? లేక వేరే పార్టీకి మద్దతు ఇస్తారా? అనే అంశంపై తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ఇంకా స్పష్టతనివ్వలేదు. **కాంగ్రెస్ అభ్యర్థిగా మళ్లీ దానమే...?** ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో ఏ పార్టీ గెలుస్తుందోనన్న ప్రచారం ఊపందుకున్నది. గెలుపు తమదే అని అధికార పార్టీ అంటే కాదు.. కాదు.. తమదేనంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ చెబుతున్నది.

గెలుపుపై ఎవరి వ్యూహాలు వారు రచిస్తున్నారు. కాంగ్రెస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పోటీ చేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. అయితే ఖైరతాబాద్ నుంచి సి రోహిన్‌రెడ్డి, పి విజయారెడ్డి కూడా ఆశావహులుగా ఉన్నారు.

# వెల్‌కమ్...కామ్రేడ్

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘనస్వాగతం పలికారు. మూడు సంవత్సరాల తర్వాత అమెరికాలో జిన్‌పింగ్ జరుపుతున్న తొలి పర్యటన పెద్ద పురోగతిని అందిస్తుందన్న అంచనాలు లేకపోయినప్పటికీ ఇరు దేశాల మధ్య 11 నెలలుగా కొనసాగుతున్న వాణిజ్య ఒప్పందాన్ని పొడిగించేందుకు అంగీకారం కుదిరింది. నవంబరులో ఈ ఒప్పందం కాలపరిమితి ముగియాల్సి ఉండగా వచ్చే సంవత్సరం జనవరి 10వ తేదీ వరకూ దీనిని పొడిగించాలని అంగీకారానికి వచ్చామని అమెరికా వాణిజ్య మంత్రి స్కాట్ బెస్సెంట్ చెప్పారు. చైనా ఉప ప్రధాని హే లిఫెంగ్‌తో బెస్సెంట్ జరిపిన తాజా చర్చల అనంతరం ఒప్పందం పొడిగింపుపై అంగీకారం కుదిరింది.

# లోతట్టు ప్రాంతాలపై నిఘా

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు.పిఠాపురంలోని సుద్దగడ్డ వాగు ముంపు పరిస్థితిపై పవన్ ఆరా తీశారు. ఉప్పాడ తీర ప్రాంతంలో పరిస్థితులను అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లోని ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా రహదారులపై కూలిన చెట్లను వెంటనే తొలగించి రాకపోకలను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగింపు చర్యలు చేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు.

## జ్ఞానేష్ కుమార్ దేశద్రోహి రాజీనామా చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కమిషనర్ జ్ఞానేష్ కుమార్ పై ప్రతిపక్షాలు తమ విమర్శలను తీవ్ర తరం చేశాయి. తాజాగా బీజేపీ, చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ లపై ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఓట్లను దొంగిలిస్తున్నారని, దీనివల్ల ఎంపీలు చేసిన చట్టాలు చట్టవిరుద్ధం అవుతాయని ఆయన అన్నారు. గురువారం న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో గాంధీ మాట్లాడుతూ..కుమార్‌ను దేశద్రోహిగా అభివర్ణించారు.

ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం "నాశనం అవుతుంటే" కాంగ్రెస్ మౌనంగా చూస్తూ ఉండదని హెచ్చరించారు.

# పేదరిక నిర్మూలనకు డబ్బు మాత్రమే సరిపోదు

(మొదటి పేజీ తరువాయి)

కర్మాగారంలో కార్మికురాలిగా పనిచేసిన ఓ మహిళ, కేవలం రూ.60 వేల పెట్టుబడితో సొంతంగా ఇటుకల కర్మాగారం ప్రారంభించి, ఏడాదిలోనే 20 మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగారని చెప్పారు. పరిశ్రమలు, ప్రభుత్వం, ప్రజల సమష్టి భాగస్వామ్యంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి మార్పులు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు.పీ4 పథకం సహకారంతో రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని లోకేశ్ తెలిపారు. పాఠశాలల దత్తత కార్యక్రమంలో కంపెనీల భాగస్వామ్యం పెరుగుతోందన్నారు.విద్యార్థులకు చిన్ననాటి నుంచే జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. కుటుంబ బడ్జెట్ నిర్వహణ, వ్యవసాయం తదితర అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. విద్య, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధితో పేద కుటుంబాలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేలా పీ4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.

# రాజకీయంగా ఎదుర్కోలేకే వైసీపీ నిరసనలు

(మొదటి పేజీ తరువాయి)

విజయవాడలో ప్రశాంతంగా నిరసన తెలిపే అవకాశం ఉన్నప్పటికీ రౌడీషీటర్లను రంగంలోకి దించి అస్తవ్యస్త పరిస్థితులు సృష్టించారని మంత్రి విమర్శించారు. ఐదారు జిల్లాల నుంచి వ్యక్తులను తీసుకొచ్చి రోడ్లపై అలజడి సృష్టించడం సరికాదన్నారు.ఏపీపీఎస్సీ వ్యవహారాలపై ప్రభుత్వం విచారణ జరుపుతోందని, కొన్ని అంశాలు న్యాయస్థానాల పరిధిలో ఉన్నాయని తెలిపారు. జగన్‌రెడ్డికి డీఎస్సీ, ఏపీపీఎస్సీ మధ్య తేడా కూడా తెలియదని మంత్రి విమర్శించారు.కోవిడ్ సమయంలో ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద నిలబెట్టిన విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు. గురువులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ నాయకుడిపైనా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో ప్రజలకు తెలుసని, నాసిరకం మద్యం కారణంగా సుమారు 30 వేల కుటుంబాలు నష్టపోయాయని ఆరోపించారు.దర్యాప్తుల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే వైసీపీ నిరసనలు చేపడుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు.

# అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు.అయితే తాను 15 రోజుల క్రితం గుండెకు స్టంట్లు వేయించుకున్నానని, వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం కోలుకుంటున్నానని అంబటి రాంబాబు ఈడీకి తెలిపారు. పూర్తిగా కోలుకున్న తర్వాత ముందుగా అధికారులకు సమాచారం ఇచ్చి విచారణకు హాజరవుతానని, దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని సందేశం పంపారు. ఆయన సమాధానంపై ఈడీ అధికారులు ఇంకా స్పందించాల్సి ఉంది.ఇదే కేసులో మద్రి సుబ్బారెడ్డి, రాయపాటి పురుషోత్తమరావుల వాంగ్మూలాలను ఈడీ అధికారులు సెప్టెంబర్ 23న నమోదు చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ మద్యం దుకాణాలకు మద్యం రవాణా చేసేందుకు సిగ్మా, ప్రసాద్ ట్రాన్స్‌పోర్ట్ సంస్థలకు కాంట్రాక్టులు ఇచ్చిన వ్యవహారంపై దర్యాప్తు కొనసాగుతోంది.తొలి కాంట్రాక్టు కాలంలో సుబ్బారెడ్డి, పురుషోత్తమరావు కలిసి సుమారు 59.14 లక్షల మద్యం పెట్టెలను రవాణా చేసినట్లు దర్యాప్తు వివరాల్లో పేర్కొంటున్నారు. సిగ్మా సంస్థ నుంచి రూ.15.44 కోట్లు అందుకున్నట్లు ఈడీ విచారణలో వెల్లడైనట్లు సమాచారం. సబ్‌కాంట్రాక్టులు, నిధుల లావాదేవీలు, అంబటి రాంబాబుతో ఉన్న సంబంధాలపై అధికారులు వారిని ప్రశ్నించినట్లు తెలుస్తోంది.మద్యం రవాణా ఛార్జీలను అధికంగా పెంచడం వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.195 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు ఈడీ దర్యాప్తులో గుర్తించినట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ వ్యవహారంలో దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో అంబటి రాంబాబుకు జారీ చేసిన నోటీసులు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# రాత్రయితే ఎత్తు తగ్గుతోందట..?

**పగలు 'నార్మల్'.. రాత్రి 'షార్ట్'!**

**పగలు మామూలే.. రాత్రి మాత్రం**

**'ఎత్తు' తగ్గుతోందట!**

**పగలు ఓకే.. రాత్రి హైట్ డౌన్!**

**చీకటి పడితే ఎత్తు తగ్గుతోందట!**

**రాత్రివేళ 'హైట్' హుష్‌కాకీ!**

**ఎత్తుకు ఏమైందో.. రాత్రయితే**

**తగ్గిపోతోందట!**

**పగటి హైట్‌కు.. రాత్రి హాఫ్ హైట్‌కు!**

**రాత్రయితే తగ్గుతున్న ఎత్తు.. కలెక్టర్‌ను**

**ఆశ్రయించిన యువకుడు**

**హైట్‌పై కొత్త టెన్షన్.. రాత్రయితే**

**తగ్గుతోందంటూ ఫిర్యాదు**

**యూపీఎస్సీకి సిద్ధమవుతుండగా..**

**హైట్‌పై మరో 'టెస్ట్'!**






**కర్నూలు:సెప్టెంబర్ 24(నేటి మినిట్ టు మినిట్):** సాధారణంగా వయసు పెరిగేకొద్దీ ఎత్తు పెరగడం గురించి వింటుంటాం.. కానీ కర్నూలు జిల్లాలో ఓ యువకుడు మాత్రం తనకు రాత్రివేళల్లో ఎత్తు తగ్గిపోతోందంటూ అధికారులను ఆశ్రయించడం చర్చనీయాంశంగా మారింది.పులకుర్తికి చెందిన సుధాకర్ యూపీఎస్సీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. రెండేళ్ల క్రితం తన అన్న మృతి చెందిన తర్వాత తాను తీవ్ర ఆందోళనకు గురవుతున్నానని తెలిపాడు. తనపై ఎవరో చేతబడి చేశారనే అనుమానం కూడా ఉందని వెల్లడించాడు. **పగలు ఓకే.. రాత్రి వచ్చేసరికి సమస్య!**పగటిపూట తన ఎత్తు సాధారణంగానే ఉంటుందని, అయితే రాత్రివేళల్లో మాత్రం తన ఎత్తు తగ్గిపోతున్నట్లు అనిపిస్తోందని సుధాకర్ చెబుతున్నాడు. ఈ సమస్యతో పలువురు వైద్యులను సంప్రదించినప్పటికీ వైద్యపరంగా ఎలాంటి సమస్యను గుర్తించలేదని పేర్కొన్నాడు.సాధారణంగా యూపీఎస్సీకి సిద్ధమవుతున్న యువతకు సిలబస్, పరీక్షలు, పోటీ వంటి టెన్షన్లు ఉంటాయి. కానీ సుధాకర్‌కు మాత్రం వీటికి తోడు 'ఎత్తు'పై మరో కొత్త టెన్షన్ వచ్చిపడింది. **కలెక్టర్‌ను ఆశ్రయించిన యువకుడు**తనకు ఎదురవుతున్న సమస్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సుధాకర్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. తన సమస్యపై అధికారులు స్పందించి పరిష్కారం చూపాలని కోరుతున్నాడు. అయితే రాత్రివేళల్లో ఎత్తు తగ్గిపోతుందన్న విషయంపై వైద్యపరమైన కారణాలు, వాస్తవ పరిస్థితులు ఏమిటన్నది స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం ఈ వింత ఫిర్యాదు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# 'అనంతలో అనంతలక్ష్మి.... బస్సు బోల్తా'

- **బోల్తా పడిన స్కూల్ బస్సు.. సేఫ్‌గా బయటపడ్డ విద్యార్థులు!**
- **'అదృష్టం' తోడై తప్పిన పెను ప్రమాదం.. కారణాలపై పోలీసుల ఆరా**





**బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 24(నేటి మినిట్ టు మినిట్):** విద్యార్థులను తీసుకెళ్తున్న అనంతలక్ష్మి పాఠశాల బస్సు బుక్కరాయసముద్రం మండలం సిద్ధారాంపురం రోడ్డు సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి విద్యార్థులను పాఠశాలకు తీసుకెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.బస్సు అదుపుతప్పి ఒక్కసారిగా బోల్తా పడటంతో విద్యార్థులు, స్థానికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. అయితే అదృష్టవశాత్తూ విద్యార్థులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన తీరు చూస్తే 'ప్రమాదం బోల్తా కొట్టినా.. అదృష్టం మాత్రం నిటారుగా నిలిచింది' అన్నట్లుగా పరిస్థితి కనిపించింది. **ప్రమాదానికి కారణం ఏమిటి?**బస్సు అదుపుతప్పడానికి గల కారణాలపై బుక్కరాయసముద్రం పోలీసులు విచారణ చేపట్టారు. డ్రైవర్ నిర్లక్ష్యమా.. అతివేగమా.. లేక రహదారి పరిస్థితులా అనే కోణాల్లో వివరాలను పరిశీలిస్తున్నట్లు తెలిసింది. బస్సు పరిస్థితి, డ్రైవర్ నడిపిన విధానం తదితర అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. **తల్లిదండ్రుల్లో ఆందోళన** ప్రమాద వార్త తెలియడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళనకు గురయ్యారు. అయితే విద్యార్థులందరూ క్షేమంగా ఉన్నారని తెలియడంతో ఊపిరి పీల్చుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్కూల్ బస్సుల ఫిట్‌నెస్, డ్రైవర్ల నైపుణ్యం, వేగ నియంత్రణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

# అనంతపురంలో మణప్పురం రితిజ్యువలరీ రెండో షోరూమ్ ప్రారంభం





**అనంతపురం, సెప్టెంబర్ 24(నేటి మినిట్ టు మినిట్):** నగర నడిబొడ్డున మణప్పురం రితిజ్యువలరీ రెండో షోరూమ్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. మణప్పురం గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ వి.పి. నందకుమార్, మేనేజింగ్ డైరెక్టర్ సుష్మా నందకుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి షోరూమ్‌ను ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇది మణప్పురం రితిజ్యువలరీకి నాలుగో షోరూమ్ కాగా, అనంతపురంలో రెండో బ్రాంచ్ కావడం విశేషం. **సీఎస్ఆర్‌లో భాగంగా సైకిళ్ల పంపిణీ**షోరూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా కంపెనీ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా అనంతపురంలోని ఎస్‌కేడీ, రహమత్, కేఎస్ఆర్, 15వ వార్డు, నెహ్రూ, నేతాజీ పాఠశాలలకు చెందిన 100 మంది పేద విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను బహూకరించారు. విద్యార్థినులను ప్రోత్సహించడంతో పాటు వారి విద్యాభ్యాసానికి తోడ్పడే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. **ప్రముఖుల హాజరు**షోరూమ్ ప్రారంభోత్సవానికి డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ ఎం. కేశవరెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, అనంతపురం అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్లా పల్లవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. **కంపెనీ ప్రతినిధులు పాల్గొనడం** కార్యక్రమంలో మణప్పురం కంపెనీ సీఈవో సి.పి. బాలు, నేషనల్ సేల్స్ హెడ్ కె. శిహబ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెడ్ సి. లక్ష్మణ్, మార్కెటింగ్ హెడ్ ,ఎం.ఎస్. ముస్తఫా తో పాటు కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్‌గా చల్లా బాలాజీ

**- ఏకగ్రీవంగా ఎన్నుకున్న మానవత కుటుంబ సభ్యులు**



**వేంపల్లె సెప్టెంబర్ 24(నేటి మినిట్ టు మినిట్):** మానవత ఆత్మీయ సహకార కమిటీ వేంపల్లె మండల చైర్మన్ గా చల్లా బాలాజీ ఎన్నికయ్యారు. గురువారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి సమక్షంలో కుటుంబ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం చైర్మన్ గా ఎన్నికైన చల్లా బాలాజీకి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చల్లా బాలాజీ మాట్లాడుతూ తనను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ.. కమిటీ అభివృద్ధితో పాటు మానవత లక్ష్యాలను ప్రజల్లో తీసుకెళ్లి ఉత్తమ సమాజ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే మానవత కుటుంబ సభ్యత్వాలు పూర్తి చేసి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా నగదును అందజేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి, సహాయ చైర్మన్ కావలి కృష్ణతేజ, కన్వీనర్ రంగారెడ్డి, అధ్యక్షుడు సుభాష్, జిల్లా సంయుక్త కార్యదర్శి డా.యోగీశ్వర బాబు, గోవర్ధన్, రాజారాం, రెడ్డయ్య, శ్రావణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ,ఎస్టీ బాధితులకు త్వరితగతిన న్యాయం, పరిహారం అందాలి

**- జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్**




**పుట్టపర్తి, సెప్టెంబర్ 24(నేటి మినిట్ టు మినిట్):** జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ వర్గాలపై ఎటువంటి దాడులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఒకవేళ దాడులు జరిగితే బాధ్యులపై కేసులు నమోదు చేసి బాధితులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారాన్ని వేగంగా అందించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మిని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన D.V.M.C (జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ) మరియు మాన్యువల్ స్కావెంజర్స్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,డిఆర్ఓ కొండయ్య , జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, ఆర్డీఓలు,ఎస్‌డిపిఓలు, మునిసిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ... అక్టోబర్ 08వ తేదీ నాడు రెవెన్యూ భవన్ నందు రాజ, రాల సమస్యల పరిష్కారానికై ప్రత్యేకంగా "స్పెషల్ గ్రీవెన్స్ డే" నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రతి నెల చివరి తేదీన రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ శాఖ మరియు మండల స్థాయి అధికారుల సమన్వయంతో "సివిల్ రైట్స్ డే" ను ఖచ్చితంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

# ఆక్రమిత డీకేటీ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటాం




**సిద్ధవటం సెప్టెంబర్ 24(నేటి మినిట్ టు మినిట్):** మండల పరిధిలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ రెవెన్యూ డీకేటీ భూములను గుర్తించి,నిబంధనల ప్రకారం ఆక్రమణలు తొలగించి తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటామని సిద్ధవటం తహసీల్దార్ విజయ్‌కుమార్ స్పష్టం చేశారు. గురువారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఆక్రమణకు గురైన డీకేటీ భూములను గుర్తించి పరిశీలిస్తున్నామని, వాటిలో సాగు చేస్తున్నా, ఇతర అవసరాలకు వినియోగిస్తున్నా నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆయా భూముల్లో పెంచుతున్న చెట్ల విషయంలోనూ తగిన చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ భూములు, స్థలాలను ఆక్రమించేందుకు ప్రయత్నించినా, కబ్జాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైతే కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు రెవెన్యూ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.

# మైనర్ బాలిక కేసులో 'బెయిలబుల్' మలుపు!

**● జవాన్ అసోం పరార్.. పోలీసుల తీరుపై తల్లి ఫిర్యాదు ● ఫోక్సో కేసు ఎందుకు కాదు?.. బెయిలబుల్ సెక్షన్లపై కమిషన్ ఆరా ● బాలల హక్కుల కమిషన్ ముందు కన్నీటిపర్యంతమైన బాధితురాలి తల్లి ● పోలీసులు బెయిలబుల్ సెక్షన్లు.. జవాన్ పరార్! ● 'మా పాపకు న్యాయం చేయండి' అంటూ కమిషన్‌ను ఆశ్రయించిన తల్లి ● కేసు పెట్టారు.. జవాన్ మాత్రం కనిపించడంలేదు! ● పోలీసుల తీరుపై బాలల హక్కుల కమిషన్ ముందు తల్లి ఆవేదన ● బెయిలబుల్ సెక్షన్లతో 'బెయిల్' దారిలో జవాన్? ● మైనర్ బాలిక వ్యవహారంలో పోలీసుల తీరుపై ఫిర్యాదు ● 'న్యాయం ఎక్కడ?'.. కమిషన్ ముందు తల్లి కన్నీళ్లు ● జవాన్ అసోం పరారుపై పోలీసుల వివరణ కోరిన బాలల హక్కుల కమిషన్...? ● మైనర్ బాలిక ఫిర్యాదు.. జవాన్ పరార్.. పోలీసులపై ఆరోపణలు ● బెయిలబుల్ సెక్షన్లపై సమగ్ర విచారణకు కమిషన్ హామీ..?**



కమిషన్‌కు కంప్లైంట్ చేసిన బాధితురాలు తల్లీ

**అనంతపురం, సెప్టెంబర్ 24(నేటి మినిట్ టు మినిట్):** మైనర్ బాలికను ప్రేమ పేరుతో మోసం చేసి, శారీరకంగా వేధించాడని ఆరోపిస్తూ ఆమె తల్లి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌ను ఆశ్రయించింది. నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆర్మీ జవాన్ అసోంకు వెళ్లిపోయినా పోలీసులు ఇప్పటివరకు పట్టుకోలేదని బాధితురాలి తల్లి ఆరోపించింది. **ఫోక్సో కేసు బదులు బెయిలబుల్ సెక్షన్లా? పోలీసుల తీరుపై బాలల హక్కుల కమిషన్ ముందు తల్లి ఆవేదన** తన కుమార్తెకు న్యాయం చేయాలని, పోలీసులు పెట్టిన సెక్షన్లపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆమె కోరింది. కేసులో బెయిలబుల్ సెక్షన్లు ఎందుకు నమోదు చేశారనే అంశంపై కమిషన్ వివరాలు కోరింది. ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కమిషన్ హామీ ఇచ్చింది. **ఫోక్సో కేసు బదులు బెయిలబుల్ సెక్షన్లా?.. జవాన్ పరార్‌పై తల్లి ఫిర్యాదు** మైనర్ బాలికను ప్రేమ పేరుతో మోసం చేసి, ప్రలోభాలకు గురిచేసి శారీరకంగా వేధించాడని ఆరోపిస్తూ ఆమె తల్లి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌ను ఆశ్రయించింది. నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆర్మీ జవాన్ అసోంకు వెళ్లిపోయినా ఇప్పటివరకు పోలీసులు పట్టుకోలేదని బాధితురాలి తల్లి కమిషన్ దృష్టికి తీసుకువచ్చింది.తన కుమార్తెకు న్యాయం చేయాలని కోరుతూ కమిషన్ ఎదుట తల్లి కన్నీటిపర్యంతమైంది. నిందితుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయకుండా బెయిలబుల్ సెక్షన్లు నమోదు చేసి పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించింది. నిందితుడు పోలీసుల నుంచి తప్పించుకుని అసోంకు వెళ్లిపోయినప్పటికీ అతడిని అదుపులోకి తీసుకోవడంలో జాప్యం జరుగుతోందని పేర్కొంది. **'మా పాపకు న్యాయం చేయండి'** తన కుమార్తెను సుమారు రెండేళ్లుగా ప్రేమ పేరుతో నమ్మించి, పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేశాడని తల్లి ఆరోపించింది. ఈ వ్యవహారంలో పోలీసులు సకాలంలో స్పందించి ఉంటే నిందితుడు పరారయ్యే పరిస్థితి వచ్చేది కాదని ఆమె వాపోయింది. కేసు విషయంలో తమకు సరైన సమాచారం ఇవ్వకుండా పోలీసులు వ్యవహరిస్తున్నారని కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. **బెయిలబుల్ సెక్షన్లపై కమిషన్ ప్రశ్నలు** మైనర్ బాలికకు సంబంధించిన కేసులో బెయిలబుల్ సెక్షన్లు ఎందుకు నమోదు చేశారనే అంశంపై బాలల హక్కుల కమిషన్ ఆరా తీసింది. కేసు నమోదు చేసిన విధానం, ఇప్పటివరకు జరిగిన దర్యాప్తు, నిందితుడు పరారైన పరిస్థితులపై వివరాలు కోరినట్లు సమాచారం. బాధిత కుటుంబానికి తెలియకుండానే కొన్ని సెక్షన్లు నమోదు చేశారని బంధువులు కమిషన్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలుస్తోంది. **జవాన్ పరార్.. పోలీసుల దర్యాప్తుపై అనుమానాలు** నిందితుడు అసోంకు వెళ్లిపోయినప్పటికీ ఇప్పటివరకు అతడిని పట్టుకోకపోవడంపై బాధిత కుటుంబం అనుమానాలు వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తులో పోలీసుల నిర్లక్ష్యం ఏమైనా ఉందా అనే అంశంపైనా విచారణ జరపాలని తల్లి కోరింది. నిందితుడిని త్వరగా అదుపులోకి తీసుకుని బాధితురాలికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసింది. **నిజాలు తేలితే చర్యలు: కమిషన్** బాధిత కుటుంబం చేసిన ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి వాస్తవాలను నిర్ధారిస్తామని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ హామీ ఇచ్చినట్లు సమాచారం. పోలీసుల దర్యాప్తులోనూ ఏవైనా లోపాలు, నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే సంబంధిత అధికారులపై చర్యలకు సిఫార్సు చేస్తామని కమిషన్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. బాలల భద్రతకు సంబంధించిన అంశాల్లో నిర్లక్ష్యానికి తావులేదని, కేసులోని అన్ని కోణాలను పరిశీలించి బాధితురాలికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ అధికారులను ఆదేశించినట్లు సమాచారం.

# 'ట్రెల్లిస్ ఘటన ....సుమోటోగా విచారణ దిశగా బాలల హక్కుల కమిషన్

**● ' ట్రెల్లిస్ స్కూల్ ఘటనపై బాలల హక్కుల కమిషన్ విచారణ ' ● 60 మంది విద్యార్థుల నుంచి గోప్యంగా సమాచారం సేకరణ ● ట్రెల్లిస్ స్కూల్‌కు కమిషన్ క్లాస్.. మూడు గంటల విచారణ ● 60 మంది పిల్లల మాటలు.. కమిషన్ ముందు కీలక ప్రశ్నలు ● ఘటనపై ఆలస్యం ఎందుకు?.. ట్రెల్లిస్ స్కూల్‌లో కమిషన్ ఆరా ● పిల్లలతో గోప్య విచారణ.. స్కూల్ యాజమాన్యానికి కమిషన్ ప్రశ్నలు ● ట్రెల్లిస్ ఘటనపై కమిషన్ సీరియస్.. ఇక నివేదికలో అసలు కథ! ● మూడు గంటలు స్కూల్‌లోనే.. పిల్లల నుంచి కమిషన్ వివరాల సేకరణ ● ట్రెల్లిస్ ఘటనకు 'కమిషన్ క్లాస్'.. 60 మంది విద్యార్థుల వాంగ్మూలాలు ● ఆలస్యంపై ఆరా.. బాధ్యులపై చర్యలకు కమిషన్ హెచ్చరిక ● మీడియా బయటపెట్టింది.. కమిషన్ లోపలికి వెళ్లింది! ● ట్రెల్లిస్ ఘటనపై కమిషన్ విచారణ.. 'అసలు ఏం జరిగింది?'**






మీడియా ముందు మాట్లాడుతున్న వి. గాంధీ బాబు,ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

**అనంతపురం, సెప్టెంబర్ 24(నేటి మినిట్ టు మినిట్):** ట్రెల్లిస్ స్కూల్‌లో జరిగిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సుమారు మూడు గంటల పాటు విచారణ చేపట్టింది. కమిషన్ ప్రతినిధి వి. గాంధీబాబు నేతృత్వంలో అధికారులు పాఠశాలకు వెళ్లి విద్యార్థులు, పాఠశాల యాజమాన్యంతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు.మీడియా, యూట్యూబ్ ఛానళ్ల ద్వారా ఘటన వెలుగులోకి రావడంతో కమిషన్ సుమోటోగా తీసుకుని విచారణ చేపట్టినట్లు గాంధీబాబు తెలిపారు. సుమారు 60 మంది విద్యార్థుల నుంచి గోప్యంగా సమాచారం సేకరించినట్లు చెప్పారు.ఘటనపై ఎఫ్ఐఆర్ ఎప్పుడు నమోదైంది, ఇప్పటివరకు ఎలాంటి విచారణ జరిగింది, ఘటన జరిగిన వెంటనే ఎందుకు చర్యలు తీసుకోలేదనే అంశాలపై వివరాలు సేకరించినట్లు తెలిపారు. బాలికల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, విద్యార్థుల నుంచి వచ్చిన సమాచారాన్ని పరిశీలించి బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలకు ఆదేశాలు ఇస్తామని కమిషన్ స్పష్టం చేసినట్లు చెప్పారు.పూర్తి విచారణ అనంతరం ఎవరెవరిపై చర్యలు తీసుకోవాలనే విషయాన్ని నివేదిక రూపంలో వెల్లడిస్తామని గాంధీబాబు తెలిపారు. ఘటనను వెలుగులోకి తీసుకువచ్చిన మీడియా పాత్రపైనా పరిశీలన ఉంటుందని కమిషన్ పేర్కొన్నట్లు వెల్లడించారు. **ట్రెల్లిస్ ఘటనలో మీడియా హస్తంపైనా విచారణా?**అత్యంత గోప్యంగా వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్న కమిషన్ తీరు చర్చనీయాంశం ట్రెల్లిస్ స్కూల్ ఘటనపై విచారణ సందర్భంగా మీడియా పాత్రపైనా పరిశీలన ఉంటుందని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పేర్కొన్న తీరు ఆశ్చర్యానికి గురిచేసింది. ఘటనను వెలుగులోకి రానివ్వకుండా మీడియా సంస్థలపై కూడా విచారణ చేపట్టి, వివరాలను అత్యంత గోప్యంగా సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని కమిషన్ తెలిపినట్లు సమాచారం విశ్వసనీయ వర్గాల సమాచారం. **ఘటన వెనుక ఉన్న మీడియాపైనే ఆరా..?** అసలు ఘటనపై నిజానిజాలు తేల్చాల్సిన విచారణలో మీడియా పాత్రను కూడా పరిశీలిస్తామని చెప్పడంతో ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. విద్యార్థుల నుంచి సేకరించిన సమాచారంతో పాటు మీడియా కథనాలపై కూడా సమగ్రంగా పరిశీలన జరిపి, బాధ్యులెవరో తేల్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని కమిషన్ పేర్కొన్నట్లు తెలుస్తోంది.



# 62 డివిజన్లలో గెలుపే లక్ష్యం: అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం, సెప్టెంబర్ 24(నేటి మినిట్ టు మినిట్):** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ పరిశీలకుడు నరేష్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు తిప్పేస్వామి, నియోజకవర్గ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ హయాంలో అనంతపురం నగరంలో రూ. 1,000 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ శ్రేణులు ఐకమత్యంతో పనిచేసి 62 డివిజన్లతో పాటు మేయర్ స్థానాన్ని గెలుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈసారి యువత, కొత్తవారికి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. నరేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అందరి సూచనలు తీసుకుని అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, అనంతపురం కార్పొరేషన్‌లో వైసీపీ విజయానికి సమష్టిగా కృషి చేయాలని కోరారు. తిప్పేస్వామి మాట్లాడుతూ స్థానిక ఎన్నికలను సీరియస్‌గా తీసుకుని పార్టీ విజయానికి పనిచేయాలని సూచించారు. **స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో రమేష్‌గౌడ్**అనంతపురం అర్బన్ నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ పరిశీలకుడు నరేష్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు బోయ తిప్పేస్వామి హాజరయ్యారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ట్రెల్లిస్ స్కూల్ ఘటన పై విచారణ చేయాలని విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు కంప్లైంట్ చేస్తున్న దృశ్యాలు



M/S SUNIL PUBLICATIONSPrinting Press (Name & Address)PrinterM/S SUNIL PUBLICATIONS D.NO.: 28-5-782, HOUSING BOARD COLONY, REVENUE WARD NO. 28, ANANTAPUR., ANDHRA PRADESH - 515001.